ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

మాజీ మేయర్ రవీందర్‌సింగ్

మాట్లాడుతున్న మాజీ మేయర్ రవీందర్‌సింగ్

కార్పొరేషన్, ఫిబ్రవరి 13 : పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా మారుతానని, ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలని మాజీ మేయర్ రవీందర్‌సింగ్ కోరారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఆది నుంచీ ఉద్యమంలో ఉన్నానని, విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో కొనసాగుతున్నానని చెప్పారు. కొందరు వ్యక్తులు ఈ ఎన్నికల్లో డబ్బులను నీరులాగా ప్రవహిస్తున్నారని ఆరోపించారు. వారు విద్యావంతులు కాదని విద్యా వ్యాపారవేత్తలని విమర్శించారు. కేవలం వారు తమ వ్యాపారం కోసం మాత్రమే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారన్నారు. వారికి టీచర్ ఎమ్మెల్సీకి కూడా పోటీ చేసే అవకాశం ఉందని కానీ, పోటీ చేస్తే ప్రభుత్వ టీచర్లు వ్యతిరేకిస్తారన్న భయంతోనే పోటీలోకి రావడం లేదన్నారు. డబ్బులు ఇచ్చి తాను టికెట్లు కొనుగోలు చేయలేదన్నారు. పోటీ చేస్తున్న వారిలో ఎవ్వరూ గెలిచినా కాంగ్రెస్‌లోకే పోతారని, తాను మాత్రం ఉద్యమం నుంచి వచ్చామని ప్రజల పక్షాన పోరాటం చేస్తానని తెలిపారు. తాను మేయర్‌గా ఉన్న కాలంలో కార్మికులకు పీఎఫ్ ఉండాలిని అమలు చేసి చూపించానన్నా రు. తనకు మద్దతు ఇస్తే తప్పకుండా ప్రైవేట్ టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. వారి శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తానన్నారు. ప్రైవేట్ టీచర్లకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందిస్తానని తెలిపారు. తాను 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉంటానని తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు పెండ్యాల మహేశ్, కెసారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో ఎద్దు మృతి

వీణవంక, ఫిబ్రవరి13 : కొండపాకలో దాట్ల మల్లయ్యకు చెందిన ఎద్దు కరెంట్ షాక్‌తో మృతి చెందింది. బాధితుడి కథనం ప్రకారం.. మల్లయ్య కొండపాక శివారులోని మానేరు పక్కన పొలంగట్లపై ఎడ్లను మేపుతుండగా, ప్రమాదవశాత్తు ఒక ఎద్దు అక్కడే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలింది. దీంతో వి ద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే చనిపోయిం ది. దాని విలువ రూ. 80 వేలు ఉంటుంద ని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.

హైనా దాడిలో దూడ మృతి

చిగురుమామిడి, ఫిబ్రవరి 13 : సుందరగిరిలో కంది విజయలక్ష్మి వ్యవసాయ బావి వద్ద కట్టివేసిన దూడ హైనా దాడిలో మృతి చెందింది. ఈ విషయాన్ని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శేఖర్, మండల పశువైద్యాధికారి సాంబరావు తెలిపారు. బాధితురాలికి పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు.

సభ్యుల సహకారంతోనే అభివృద్ధి

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 13 : సహకార సంఘాలు అభివృద్ధి చెందాలంటే సభ్యుల సహకారం ఎంతో ముఖ్యమని గట్టుదుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు అనభేరి రాధాకిషన్ అన్నారు. గురువారం మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం అర్ధవార్షిక సాధారణ సభను నిర్వహించారు. సీఈవో రామయ్య అర్ధవార్షిక నివేదికను చదివి వినిపించారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీతో పాలక వర్గం పదవీ కాలం ముగుస్తుందని, అయినప్పటికీ తమ సేవలను అందిస్తామని చెప్పారు. ఉపాధ్యక్షుడు కర్క అనంతరెడ్డి, పాలక వర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కార్మికుల ఆరోగ్యమే లక్ష్యం

కార్పొరేషన్, ఫిబ్రవరి 13 : పారిశుధ్య కార్మికుల ఆరోగ్యమే లక్ష్యంగా నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటుందని అసిస్టెంట్ కమిషనర్ వేణుమాధవ్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతిలో జిల్లా క్షయ నివారణ శాఖ, మెప్మా, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం చేపట్టిన – నిక్షయ్ శివీర్ అనే పథకంలో భాగంగా దాదాపు వెయ్యి మంది కార్మికులకు వైద్యులు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డీటీసీవో కేవీ రవీందర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మొహియుద్దీన్, డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ విష్ణు, మెప్మా పీడీ మాధవరెడ్డి, టీబీ మెడికల్ ఆఫీసర్ అనిత రెడ్డి, మెడికల్ ఫీసర్ సాయిరాజ్, డీపీఎం అశోక్, ఎస్టీఎస్ సతీష్, అమరేందర్, రవీందర్, మెప్మా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ శ్రీవాణి, టీఎంసీ అనిత, రాజు, నరేందర్, ముబీనా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చిగురుమామిడి, ఫిబ్రవరి 13 : ఇటీవల రేకొండలో మృతి చెందిన పలువురి కుటుంబాలను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యుల ఇండ్లకు వెళ్లి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కిమ్స్‌లో అలరించిన 'బిర్యానీ వర్సెస్ పులావ్'

వంటలు పరిశీలిస్తున్న నిర్వాహకులు

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 13 : జిల్లా కేంద్రంలోని కిమ్స్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర షెఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'బిర్యానీ వర్సెస్ పులావ్' కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు దాదాపు 200 రకాల బిర్యా నీ, పులావు వంటకాలు తయారు చేసి, తీసుకువచ్చారు. కేవలం కిమ్స్ విద్యాసంస్థల విద్యార్థులే కాకుండా వివిధ కళాశాలల విద్యార్థులు భాస్వాములయ్యారు. అనంతర కిమ్స్ విద్యాసంస్థల చైర్మన్ పీ రవీందర్ రావు, వైస్ చైర్మన్ సాకేత్ రామారావు, తెలంగాణ రాష్ట్ర షెఫ్ అసోసియేషన్ బాధ్యులు షెఫ్ నవీన్, రిజ్వాన్, సోనాలీ, జనార్దన్, అమిత్, పవన్, అరు ణ్, వెంకట్, స్టీవ్ వంటలు పరిశీలించారు. ఇక్కడ కిమ్స్ విద్యాసంస్థల పున్సిపాళ్లు బి.అర్జున్ రావు, గౌతమ్, కృష్ణ మోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతి అఫియా, ద్వితీయ బహుమతి మోహన్, శివసాయి నిలువగా, తృతీయ స్థానంలో వీ రాహుల్ నిలిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పార్టిస్పేషన్ సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు.

సుంకె పరామర్శ

గంగాధర, ఫ్రిబవరి 13 : వెంకంపల్లి పంచాయతీ పరిధిలోని పోతుగంటిపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోకల మల్లేశం తండ్రి రాజయ్యకు కాలుకు శస్త్ర చికిత్స జరుగగా, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గురువారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం సందర్శన

కలెక్టరేట్, ఫిబ్రవరి 13 : నగరంలోని వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధాశ్రమాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేశ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులతో ముచ్చటించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నిక

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 13 : జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో కార్జానగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని మహేక్ జబీన్ ఎన్నికైంది. ఫిజికల్ సైన్స్ ఫోరం ముందుగా పాఠశాల స్థాయిలో, ఆ తర్వాత మండల స్థాయిలో, ఆ తర్వాత జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. కరీంనగర్ జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫిజికల్ సైన్స్ పోటీలకు ఎన్నికైన మహేక్ జబీన్‌ను డీఈవో జనార్దన్ రావు, పాఠశాల హెచ్ఎం సత్యనారాయణాచారి అభినందించారు. ఉపాధ్యాయులు త్రివేణి, మోహన్, ప్రభాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
GOLD FINANCE
★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఎన్నికల విధుల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్ : మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టరేట్, ఫిబ్రవరి 13 : స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణపై రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తగా నిర్వర్తించాలని సేచించారు. ఎన్నికల నియమ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన ఉన్నపుడే ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం అందించిన కరదీపికను రిటర్నింగ్ అధికారులు తప్పనిసరి చదవాలని స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, పార్టీ గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ విధానం, ఓట్ల లెక్కింపు, ఎన్నికల నియమావళి, తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు దేవి శ్రీనివాస్, టీ సంపత్, ఆర్ రవీందర్, పరశురామ్ ఆర్వోలు, ఏఆర్‌వోలకు శిక్షణ ఇచ్చారు. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డీపీవో పవన్ కుమార్ పాల్గొన్నారు.

సఖీ సేవలపై అవగాహన కల్పించాలి

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖీ కేంద్రం అందిస్తున్న సేవలపై మహిళలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సఖీ కేంద్రం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం నిర్వాహక కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, సఖీ సేవలపై అందరికీ తెలిసేలా జనావాసా ప్రాంతాల్లో, కలెక్టరేట్ ప్రాంగణంలో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేశ్, శిక్షణ కలెక్టర్ అజయ్‌యాదవ్, జిల్లా సంక్షేమాధికారి సబిత, బీఎండబ్ల్యూవో పవన్‌కుమార్, డీఈవో జనార్ధన్‌రావు, సఖీ కేంద్రం అడ్మిన్ లక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు.

చట్టబద్ధమైన దత్తతే శ్రేయస్కరం

సంతానంలేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవడమే శ్రేయస్కరమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. నగరంలోని శిశుగృహ నుంచి ఐదుగురు మగ శిశువులు, నలుగురు ఆడ శిశువులను వివిధ జిల్లాలకు చెందిన పిల్లలు లేని దంపతులకు గురువారం దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశమందిరంలో వారికి దత్తత ఉత్తర్వులు అందజేశారు. చట్టబద్ధమైన దత్తత కోసం నగరంలోని బాల రక్ష భవన్‌లోని జిల్లా సంక్షేమాధికారిని సంప్రదించాలని సూచించారు. జిల్లా సంక్షేమాధికారి కర్ర సబిత, డీసీపీవో పర్వీన్, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, పీవో తిరుపతి, శిశుగృహ మేనేజర్ తేజస్వి, రమాదేవి పాల్గొన్నారు.

అక్షర చిట్‌ఫండ్ ఆస్తులు జప్తు

రాంనగర్, ఫిబ్రవరి 13: డిపాజిటర్లను మోసం చేసిన ఘటనలో అక్షర చిట్‌ఫండ్ యాజమాన్యంపై కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కేసులు నమోదు చేశారు. చీటీల పేరిట డబ్బులు వసూలు చేసి తిరిగి ఇవ్వకపోగా, డబ్బుల కోసం వెళ్తే బెదిరింపులకు గురి చేశారని బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు వివిధ కోణాల్లో విచారణ జరిపి చిట్‌ఫండ్ డైరెక్టర్లు సహా చైర్మన్‌పై అభియోగాలు మోపుతూ అరెస్టు చేశారు. నిందితులు చైర్మన్ పేరాల శ్రీనివాసరావు, డైరెక్టర్లు పేరాల శ్రీవిద్య, సూరనేని కొండలరావు, పుప్పాల రాజేందర్, అణువుల వరప్రసాద్, గోనె రమేశ్‌పై గతేడాది ఫిబ్రవరిలో నమోదైన కేసులో అరెస్టు చేసి రి మాండ్‌కు తరలించారు. కేసు విచారణలో భాగంగా చిట్‌ఫండ్ చైర్మన్ డైరెక్టర్లు డిపాజిటర్ల నుంచి వసూలు చేసిన సొమ్ముతో భూములు కొనుగోలు చేసి అక్షర టౌన్‌షిప్ పేరిట వెంచర్లు వేసి విక్రయించేందుకు ప్రయత్నించారని గుర్తించారు. బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి కరీంనగర్ పోలీస్ కమిషనర్ అ భిషేక్ మహంతి లేఖ రాశారు. డిపాజిటర్ల రక్షణ చట్టం కింద అక్షర టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా సంపాదించబడిన స్థిరాస్తులను అటాచ్‌మెంట్ చేయాలని కోరడంతో ఈనెల 7న జీవో నెంబర్ 101 ద్వారా అక్షర టౌన్‌షిప్ స్థిరాస్తులను క్రయవిక్రయాలు జరపకుండా అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అక్షర టౌన్‌షిప్ పేరి ట రామడుగు మండలం వెదురు గ్రా మ పరిధిలో 11 కోట్ల 50 లక్షల విలువ చేసే 50 ఎకరాల భూము లు, వెలిశాలలో రెం డు కోట్ల 70 లక్షల విలువ చేసే 606 చదరపు గజాల స్థిరాస్తులు విక్రయించేందుకు వీలు లేకుండా జప్తు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

బీజేపీ వ్యాపారుల పార్టీ

- కులగణనలో మిస్సయిన వాళ్లు సర్వేలో పాల్గొనండి
- మంత్రి పొన్నం ప్రభాకర్

కార్పొరేషన్, ఫిబ్రవరి 13 : బీజేపీ వ్యాపారుల పార్టీ అని, వారికి కులగణన జరగడం ఇష్టం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. జిల్లాకేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం బీజేపీకి ఇష్టం లేదని ఆరోపించారు. జనాభాకి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం పక్షాన సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని విమర్శించారు. కులగణన సర్వేలో పాల్గొనని దాదాపు 3.1 శాతంలో కొంత మంది తమ సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. వారి కూడా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నెల 16 నుంచి 28వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంకా సమాచారం ఇవ్వని 3.1 శాతం ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఇది రీ సర్వే కాదని, ఎవరైతే సర్వేలో మిస్సయ్యారో సర్వేలో సమాచారం ఇవ్వలేదో వారు తమ సమాచారం ఇవ్వడానికి ఇది మరొక అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డిఫాల్టర్ మిల్లర్లు వారం రోజుల్లో చెల్లించాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 13 : జిల్లాలో మూడేళ్లుగా బాకీ ఉన్న సీఎంఆర్ విలువకు అనుగుణంగా బ్యాంకు గ్యారంటీగానీ, నగదు గానీ వారం రోజుల్లో చెల్లించాలని డిఫాల్టర్ రైస్‌మిల్లర్లను పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజనీకాంత్ ఆదేశించారు. సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ ప్రధాన బృందం, జిల్లా పౌరసరఫరాల శాఖ సంయుక్తాధ్వర్యంలో 2019-20 రబీ సీజన్ నుంచి 2022-23 ఖరీఫ్ సీజన్ వరకు సీఎంఆర్ చెల్లింపులో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లు, 2023-24 ఖరీఫ్ సీజన్ సమీక్షా సమావేశం గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019-20 రబీ సీజన్ నుంచి 2022-23 ఖరీఫ్ సీజన్ వరకు జిల్లాలో 59 మంది రైస్ మిల్లర్లు సీఎంఆర్ బాకీ ఉన్నట్లు తెలిపారు. అలాగే, 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ బాకీ ఉన్న 25 మంది మిల్లర్లు స్టేట్ పూల్ రైస్ కింద మిగతా మొత్తాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి వారం రోజుల్లోపు అందజేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నర్సింగారావు, డిప్యూటీ తహసీల్దార్లు, రైసు మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఇతర ప్రతినిధులు, రైస్‌మిల్లర్లు పాల్గొన్నారు.

ప్రొఫెషనల్ కోర్సులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 13 : డిగ్రీతోపాటు సీఏ, సీఎంఏ, సీఎస్ వంటి ప్రొఫెషనల్ కోర్సులను పూర్తి చేసిన కామర్స్ విద్యార్థులకు ప్రస్తుత వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో అ త్యున్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని మస్కట్ లోని మ్యాజిస్ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్ (సీఎంఏ) ప్రభాకర్ పేర్కొన్నారు. ఎస్సారార్ అటానమస్ కళాశాలలోని కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కెరియర్ గైడెన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సీఏ, సీఎంఏ, సీఎస్ కోర్సులో ప్రవేశం సిలబస్ పరీక్ష విధానం కోర్స్ ఫీజు ఇతర అంశాలను విద్యార్థులకు వివరించి ప్రోత్సహించారు. ప్రిన్సిపాల్ ఆచార్య కే రామకృష్ణ మాట్లాడుతూ, ఎస్సారార్ కళాశాలలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా చాప్టర్ ఉన్నదని, దీనిని డిగ్రీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగ అవకాశాలను పొందాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కామర్స్ విభాగాధిపతి టీ రాజయ్య, నితిన్ పాఠక్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎం మల్లారెడ్డి, డాక్టర్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో పీఎస్‌లో ఉద్యోగి వీరంగం

రాంనగర్, ఫిబ్రవరి 13 : అధికారులను చంపుతానని బెదిరించిన ఎలక్ట్రిసిటీ ఆర్టిజన్ ఉద్యోగిపై త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం.. విద్యుత్ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న అంజారెడ్డి మృతి చెందడంతో కారుణ్య నియామకం కింద అతడి కొడుకు వెంకట్‌సాయికి విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగంలో ఉద్యోగం కల్పించారు. కాగా, వెంకట్ సాయి విధులకు రాకుండా సీనియర్ అధికారులపై అమర్యాదగా ప్రవర్తిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుండడంతో అతడిని సర్కిల్ ఆఫీస్‌కు సరెండర్ చేశారు. దాంతో వెంకట్‌సాయి గురువారం ట్రాన్స్‌కో పోలీస్‌స్టేషన్ ముందుకు వచ్చి సిబ్బందిని విధులు నిర్వర్తించకుండా అడ్డుకోవడమే కాక కానిస్టేబుల్ అనిల్ సెక్యూరిటీ గార్డ్ మహేశ్‌ను చంపుతానని బెదిరించాడు. ఈ విషయం అంతా అక్కడే ఉన్న ఉద్యోగులు వీడియో తీసి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. అలాగే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసినట్టు ఇన్‌స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.

ఆంగ్ల భాషా దినోత్సవం

కొత్తపల్లి, ఫిబ్రవరి 13 : మండలంలోని ఆసీఫ్‌నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం భారత కోకిల సరోజిని నాయుడు జయంతిని పురస్కరించుకొని ఆంగ్ల భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. సరోజిని నాయకుడు చిత్రపటానికి హెచ్ఎం, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆంగ్ల ఉపాధ్యాయురాలు ఏంజలీన్‌ను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు వాసంతి, శివకుమార్, రాజేంద్రప్రసాద్, గంగాచారి, నాగవేణి, హరికృష్ణ శర్మ, సంతోష్ పాల్గొన్నారు.

సగర శంఖారావానికి తరలిరావాలి

వీణవంక, ఫిబ్రవరి 13 : రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న నాగర్ కర్నూల్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్న సగర శాంఖారావానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కట్ట రాజు, కోశాధికారి కుమారస్వామి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు పాలకులు తమను గుర్తించకపోవడం చాలా శోచనీయమని పేర్కొన్నారు. సగర శంఖారావానికి సగర కులబాంధవులు, మేధావులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

లైసెన్స్‌డ్ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వేణుగోపాల్

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 13: హుజూరాబాద్ పట్టణ లైసెన్స్‌డ్ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన నలుబాల వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలో లైసెన్స్‌డ్ ఇంజినీర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఎండీ గౌస్, కార్యదర్శిగా రామగిరి విక్రమ్, కోశాధికారిగా రావుల అరుణ్ కుమార్, ప్రోగ్రాం కన్వీనర్‌గా గోపు నరేశ్, కార్యవర్గ సభ్యులుగా వెంకటరమణ, నలుబాల సుమన్ కుమార్ ఎన్నికయ్యారు.

పీహెచ్‌సీలో మెరుగైన సేవలు అందించాలి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకుడు రవీంద్రనాయక్

జమ్మికుంట టౌన్ (హుజూరాబాద్ టౌన్)/ శంకరపట్నం, ఫిబ్రవరి 13: పీహెచ్‌సీల్లో రోగులకు మెరుగైన సేవలందించాలని వైద్య సిబ్బందికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకుడు బీ రవీంద్రనాయక్ సూచించారు. గురువారం డీఎంహెచ్‌వో వెంకటరమణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో చందుతో కలిసి ఆయన వావిలాల పీహెచ్‌సీ పరిధిలోని జమ్మికుంట-2 ఆరోగ్య ఉపకేంద్రాన్ని, శంకరపట్నం పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల సౌకర్యాలను పరిశీలించారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. శంకరపట్నంలో వైద్యాధికారి శ్రావణ్‌కుమార్‌తో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. జమ్మికుంటలో ఎన్‌హెచ్ఎం డీపీవో స్వామి, వావిలాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేశ్, జమ్మికుంట-2 మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహోన్నత పటేల్, సీహెచ్‌వో శ్యామ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, ఏఎన్ఎం మంజుల, రజిత.. శంకరపట్నంలో సీహెచ్‌వో భాస్కర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 13 : జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని ప్రతిభ చూపిన శాతావాహన విశ్వవిద్యాలయం కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలకు చెంది న ఎన్ఎస్ఎస్ యూ నిట్ 3 వలంటీర్లు అరుణ్, మధులతను యూ నివర్సిటీ వీసీ ఆచార్య ఉమేశ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా వీసీ ఉమేశ్ కు మార్ మాట్లాడుతూ, జాతీయ సేవా పథకం విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశంపై బాధ్యతను పెంపొందిస్తుందని తద్వారా సమాజానికి తమ వంతు సేవను అందించేందుకు వీలవుతుందని తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్, ఎన్ఎస్